# పరమానందయ్య గారి శిష్యులు కథ - నాటిక

రచన : కూచిభొట్ల శాంతి

పాత్రలు : పరమానందయ్య గారు, గురుపత్ని, శిష్యులు పదకొండు మంది

## రంగం-1

(తెరతీసినప్పుడు వేదిక మీద గురుపత్ని చేటలో బియ్యం చెఱుగుతూ ఉంటుంది. పరమానందయ్య గారు, వేదిక మీదకి చేతిలో పంచాంగంతో ముందుకు నడచి వచ్చి నిలబడుతారు).

గురుపత్ని ఆశ్రిత : ఏమండీ ! ఇదిగో మిమ్మల్నే !

పరమానందయ్య అద్వైత : (పంచాంగంలోకి దీక్షగా చూస్తూ వేళ్ళతో లెక్కలు వేస్తూ మధ్యమధ్యలో తల ఊపుతూ ప్రేక్షకులవైపు చూస్తు ఉంటారు).

గురుపత్ని ఆశ్రిత : అబ్బబ్బా !!! ఏమిటండీ ఆ పరధ్యానం. ఆ పంచాంగం కాస్త పక్కన పెట్టి నా మాట వినిపించుకోండి.

పరమానందయ్య అద్వైత : (భార్య వైపు తలతిప్పి) ఆఁ ... (దీర్ఘం తీస్తూ...) విషయం ఏమిటో చెప్పవోయ్. నాకవతల చాలా పనుంది.

గురుపత్ని ఆశ్రిత : (కొంచెం వెక్కిరింతగా) మీ శిష్యపరమాణువులు ఎక్కడో? పొద్దున్నే సందడే లేదు.

పరమానందయ్య అద్వైత : వాళ్ళా.. ఇప్పటివరకూ ఇక్కడే ఉండాలే. ఇంతలోకే ఎటు మాయమయ్యారో ఏమో!

గురుపత్ని ఆశ్రిత : ఇంట్లోకి బొత్తిగా వంట చెఱకు లేదు. వాళ్లని పంపించండి. వెళ్ళి తీసుకు వస్తారు.

(ఇంతలో పదకొండుమంది శిష్యులు ఒకరినొకరు తోసుకుంటూ, ఒకళ్ళనొకళ్ళు ఎగతాళి చేస్తున్నట్లు నవ్వుకుంటూ వేదిక మధ్యలోకి వచ్చిఅక్కడ గురువుగారిని చూసి చాలా బుద్ధిగా చేతులు కట్టుకుని వినయంగా ప్రక్కకు వెళ్ళి వరసగా నిలబడతారు.)

పరమానందయ్య : ఏరా! అందరూ చద్ది అన్నాలు తినటం అయ్యిందా?

శిష్యుడు1 అఖిల్ : ఓ! అయ్యింది.

శిష్యుడు2 అనిరుధ్ : ఆవకాయ ముక్క అబ్బ! పెరుగన్నంలో నంజుకుని తింటుంటే.. స్వర్గానికి బెత్తెడు దూరంలో ఉన్నట్లుంది. (చక్కటి అభినయంతో చెప్పాలి).



Scanned with CamScanner

**గురుపత్ని క్రిష్ణ** : మీకు మధ్యాహ్నానికి మంచి పిండివంటలు వండిపెడతాను. కాస్త ఏరు దాటి వెళ్ళి అడవి నుండి వంటచెఱకు (కట్టెపుల్లలు) పట్టుకురండి.

**శిష్యులందరూ మేఘన** : ఓ అలాగేనండి. పిండివంటలు చేస్తారంటే... ఇదిగో ఇప్పుడే వెళ్ళి బో..లెడు (చేతులు చాచి చూపిస్తూ) కట్టెలు తెచ్చేస్తాం. పదండ్రా! (అంటూ ఎగురుకుంటూ అందరూ వెళ్ళిపోతారు)

**క్రిష్ణ పరమానందయ్య** : ఓరేయ్!! నాయనలారా. వాగు దాటేటప్పుడు జాగ్రత్తగా ఒకరినొకరు కనిపెట్టుకుంటూ దాటండి.

**గురుపత్ని మేఘన** : (నవ్వుతూ) వీళ్ళకు చదువు మీద కంటే తిండి మీదే ధ్యాస ఎక్కువ (అని నవ్వుకుంటూ తెరవెనుకకు వెళ్ళిపోతారు)

## రంగం-2

(నలుగురైదుగురు పిల్లలు కట్టెలు ఏరుతున్నట్లు, మోపులు కట్టుతున్నట్లు హడావుడి పడుతూ నటిస్తారు। తరవాత ఒక చోట పెడతారు)

వేదికకి రెండు వైపులా నలుగురు కూర్చొని లేతనీలం రంగు చీరెలు రెండు వైపుల పట్టుకుని పైకి కిందికి నదిలో నీళ్ళలాగ కదుపుతూ ఉంటారు.)

(శిష్యులు కాళ్ళు ఎత్తి జాగ్రత్తగా అడుగులు వేసుకుంటూ వాగుదాటి ఎలా వెళ్ళాలో అని అభినయం చేస్తుంటారు)

(అందరూ జాగ్రత్తగా కట్టెలమోపు ఒకచేత్తో నెత్తిన పెట్టుకుని, రెండోచేత్తో ఇంకొకరి చెయ్యిని పట్టుకుని జాగ్రత్తగా నదిని దాటుతారు. నెత్తిమీద ఉన్న కట్టెలమోపులని అవతలి ఒడ్డున ఒక చోట పెడతారు)

**శిష్యుడు 3 అఖిల్** : ఓరేయ్! మన గురువుగారు మనకి ఏం చెప్పారు? మనందరం ఒకరినొకరు కనిపెట్టుకుని ఉండాలి అని చెప్పారు కదా ?

**శిష్యుడు 4 అనిరుధ్** : అవును. మనం పదకొండు మందిమి ఉన్నామో లేదో ! అందుకని అనుమానం లేకుండా లెక్కపెట్టుకుందాం.

**శిష్యుడు 5 సహస్ర న** : ఒకటి.. రెండు .. మూడు... పది (అందరినీ లెక్కపెట్టి అనుమానంగా బుఱ్ఱ గోక్కుని) ఒరేయ్ ఒకడు తక్కువ ఉన్నాడురా!

**శిష్యుడు 6 సహస్ర క** : నువ్వు ప్రక్కకి తప్పుకోరా. నాకు ఎక్కాలు బా...గా... వచ్చు. నేను లెక్కబెడతాను.

**శిష్యుడు 7 సహస్ర న** : (వాడిని లెక్కపెట్టనీయకుండా) ఆ ఎక్కాలు నాకూ వచ్చు, నువ్వు ప్రక్కకు జరుగు. నేను లెక్క పెడతాను. మీరందరూ వరుసగా నిలబడండి. ఒకటి, రెండు, మూడు... పది (ఇలా పది మందిని లెక్కబెట్టి కొంచెం అనుమానంగా బుఱ్ఱగోక్కుంటూ) అదేంటిరా!



Scanned with CamScanner

మనం పదకొండు మంది శుంఠలం అని కదా! గురుపత్ని ఎప్పుడూ కేకలు వేస్తూ ఉంటారు. ఇంకొకడు ఏమైనాడూ? *(దీర్ఘం తీస్తూ)*

సహస్ర క
శిష్యుడు 8 : నువ్వూరుకో నేను లెక్క పెడతాను. *(మళ్ళీ పదిమందే అని తేలుతుంది)* అమ్మో! మనలో ఒకడు నదిలో పడిపోయాడురా! *(అని గావుకేక వేస్తాడు)*

శిష్యుడు 9 : *(వాడూ లెక్క బెట్టి)* అయ్యో!!! *(అని నది వైపుకు తిరిగి బావురుమంటూ ఏడుస్తుంటాడు. వాడ్ని చూచి మిగతా అందరూ కూడా ఏడుస్తూ తెరవెనుక వెళ్ళిపోతారు.)*
సాయిస్మృతి

## రంగం-3

*(పరమానందయ్యగారు, గురుపత్ని వేదికపైకి వస్తారు. శిష్యులు ఏడుస్తూ వారి వద్దకు వస్తారు.)*

పరమానందయ్య క్రిష్ణ *(శిష్యులందరినీ చూస్తూ)* ఎందుకు ఏడుస్తున్నారు మీరందరూ? *(అని అనుమానంగా అడుగుతారు)*

గురుపత్ని మేఘన ఏడువకుండా, అసలు ఏమైందో చెప్పండి?

శిష్యుడు 10 శ్రేష్ఠ: గురువుగారు, మరేమో... మరేమో. కట్టెలు తీసుకుని మేము నది దాటి వస్తుంటే ఒకడు నదిలో పడి కొట్టుకుపోయాడండి. *(విచారంగా చెప్పాలి)*

పరమానందయ్య క్రిష్ణ *(నవ్వు ముఖంతో)* అరేయ్ నాయనా! నువ్వు ఇటు వచ్చి ఒక్కసారి లెక్కబెట్టు. అందరూ ఉన్నారో లేదో?

శిష్యుడు 11 సాయిస్మృతి : *(ఇంకా బిగ్గరగా ఏడుస్తూ)* ఒకటి...రెండు....పది....

*(పదిమందినీ లెక్కపెట్టి విచారంగా గురువు, గురుపత్ని వైపు చూస్తాడు. అందరూ అవును అన్నట్టు తలలు ఊపుతారు)*

*(గురువు గురుపత్ని ఒకరినొకరు చూసుకుని అసలు విషయం అర్థం అయ్యినట్టు నవ్వుతారు.)*

గురుపత్ని క్రిష్ణ : ఓరి మీ అమాయకత్వం ఆవు తినెయ్య!

*(అని వాళ్ళందరినీ ఒక వరుసలో నిలబెట్టి తాను లెక్కపెట్టి చూపిస్తుంది)*

అప్పుడు శిష్యులతో నిన్ను నువ్వు లెక్కపెట్టుకోవడం మరచిపోతే ఎలాగ? ఏదీ లెక్కపెట్టు

శిష్యులు అందరు : *(తనతో మొదలు పెట్టి అందరినీ లెక్కపెట్టి సంతోషంతో గంతులు వేస్తారు. అందరూ ఆనందంతో చప్పట్లు కొడతారు)*
సాయిస్మృతి
శ్రేష్ఠ

అమ్మగారూ ! అమ్మగారూ ! మా అందరికీ బాగా ఆకలి వేస్తుంది. ఆ పిండి వంటలు ఏమిటో త్వరగా చేసి పెట్టండి.

Scanned with CamScanner

గురుపత్ని క్రిష్ణ : అయ్యో!!! మీ తెలివి తెల్లారినట్లే ఉంది. ఈ పూటకి వంటచేయటం ఎలాగా చాలా ఆలస్యం అయ్యింది. సిలికానాంధ్ర మనబడి సాంస్కృతికోత్సవము జరుగుతున్నదట. అక్కడికి వెళ్ళి ఆ కార్యక్రమాలు చూసి విందుభోజనం చేద్దాం. పదండి త్వరగా.

పరమానందయ్య మేఘన : జాగ్రత్తరా నాయనలారా ! అక్కడ శ్రద్ధగా కూర్చొని బుద్ధిగా అన్ని కార్యక్రమాలూ చూడాలి.

- శుభమస్తు -

Scanned with CamScanner